**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 19 మార్చి, 2020.**

## ఇళ్ళ స్థలాల పేరుతో సాగు భూముల నుండి పేదలను గెంటెయ్యొద్దు

రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల మంది పేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాపితంగా భూసేకరణ చేపట్టింది. ఈ క్రమంలో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను పేదల నుండి బలవంతంగా తీసుకుంటున్నట్లు వివిధ ప్రాంతాల నుండి వార్తలు వస్తున్నాయి. ఫలితంగా ఆయా ప్రాంతాలలోని పేదలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలన్న నిర్ణయం సముచితం. అదే సమయంలో దశాబ్దాల క్రితం ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇచ్చింది. ఆ భూములను మరియు పేదలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూముల నుండి పేదలను బలవంతంగా తొలగించడం వల్ల వారి జీవనోపాధికి తీవ్ర విఘాతం కలుగుతుంది. అలాగే ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు దశాబ్దాల తరబడి పట్టాలు ఇవ్వలేదు. ఇప్పుడు ప్రభుత్వం రైతులను ఆ భూముల నుండి తొలగించి స్వాధీనం చేసుకుంటున్నది.

ప్రత్యామ్నాయం చూపకుండా పేదలను బలవంతంగా నిర్వాసితులను చేయడం సరైనది కాదు. అందువలన ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ స్థలాలపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం సేకరించిన ల్యాండ్ బ్యాంకు భూములు, నిరుపయోగంగా ఉన్న ఎస్ఇజెడ్ భూములు, ధనవంతులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని ఇళ్ళ స్థలాలకు వినియోగించాలి. తప్పనిసరి పరిస్థితుల్లో పేదల స్వాధీనంలో ఉన్న భూములను సేకరించాల్సి వస్తే సాగులో ఉన్నవారికి 2013 భూసేకరణ చట్ట ప్రకారం మార్కెట్ ధర చెల్లించిన తరువాత మాత్రమే ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి.

2013 భూసేకరణ చట్టం పట్టాలేని భూములకు కూడా పరిహారం ఇవ్వాలని చెప్పింది. గనుక వారి భూమిని తీసుకున్న పక్షంలో నష్టపరిహారం చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు పేరుతో పేదలను నిర్వాసితులను చేసే చర్యలు విడనాడాలని సిపిఐ(యం) కోరుతోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి